ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు,
దసరా శుభాకాంక్షలు
ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

విజయదశమి సందర్భంగా నేడు సెలవు. బుధవారం సంచిక వెలువడదు. పున:దర్శనం గురువారం

సంపుటి: 4 | సంచిక: 193 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 20 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



### ఎల్ నినో నేపథ్యంలో....
## భట్టి అధ్యక్షతన
## క్యాబినెట్ సబ్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**

ఎల్ నినో పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ ఉప-సంఘం ఏర్పాటు సూపర్ డూపర్ ఎల్ నినో దెబ్బకు ప్రపంచం మొత్తం అతలాకుతలమవుతోంది. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో కురువాల్సిన వర్షపాతం కంటే తక్కువ స్థాయిలో నమోదయ్యింది. దీంతో పంటలు ఎండిపోయి తాగునీటికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో ఎల్ నినో పరిస్థితులపై సమీక్షకు తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును అధ్యక్షుడిగా నియమించింది. ఈ కమిటీలో మరో ఐదుగురు మంత్రులు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం, దాని పర్యవసానాలపై సమీక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ క్యాబినెట్ సబ్-కమిటీలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలను సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా సీఎం సలహాదారు రామకృష్ణారావును నియమించగా సబ్-కమిటీ కన్వీనర్‌గా ప్రణాళిక శాఖ కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు వెలువరించారు.

ఎల్‌నినో, రాష్ట్రంలో కరువు పరిస్థితులపై మంత్రివర్గ ఉప సంఘం సమీక్షించి, సంబంధిత శాఖలకు ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు, సలహాలు అందజేస్తుంది. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై కూడా నివేదికలను సమర్పించనుంది.

### ఇబ్రహీంపట్నంలో ఫ్యూచర్‌సిటీ
# కమిషనరేట్ ప్రారంభం
## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిజిపి సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేట్‌ను తీర్చిదిద్దినట్లు అధికారులు వెల్లడించారు.

**'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'**

కమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి యాచారం మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శించారు.

## సింగరేణి అధికారులకు భారీగా వేతనాలు పెంపు

**హైదరాబాద్, అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**

సింగరేణి ఉన్నతాధికారులకు తెలంగాణ ప్రభుత్వం విజయ దశమి కానుక అందజేసింది. సింగరేణి అధికారులకు కోల్‌ఇండియా తరహాలో వేతనాల పెంపునకు ఉత్తర్వులు వెలువరించింది. ఈ పెంపుతో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లెవెల్ 1 నుంచి 7 వరకు.. దాదాపు 1,800 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది. సెప్టెంబర్ 25 నుంచి ఈ ప్రయోజనాలు వర్తించనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తమకు మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ కోల్‌ఇండియా తరహాలో తమకు వేతనాలు అందజేయాలని గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సింగరేణి అధికారులు విజ్ఞప్తి చేశారు. అప్పట్లో వారికి ఇచ్చిన హామీ ఈమేరకు నెరవేర్చారు. దసరాకు ముందు దాదాపు 39వేల మంది సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.596 కోట్ల బోనస్‌ను ప్రకటించిన కొద్దిరోజులకే ఈ వేతన సవరణ నిర్ణయం వెలువడింది.

# ఇండియా కూటమిలోకి జగన్..!?

### ఎస్ ఈసీ అంశంలో బీజేపీపై విమర్శలు.. కాక్రోచ్ లకు ఇటీవల మద్దతు
### నిశితంగా గమనిస్తున్న కమలదళం... అక్రమాస్తుల కేసులు రోజువారీ విచారణ వేళ కీలక మార్పులు
### రాష్ట్రంలో మారుతోన్న రాజకీయ సమీకరణాలు

**హైదరాబాద్, అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల తీసుకుంటున్న వ్యూహాత్మక రాజకీయ నిర్ణయాలు దేశ రాజధాని దిల్లీతో పాటు తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త సమీకరణాలకు తెరతీస్తున్నాయి! ఇప్పటివరకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి పార్లమెంటులో "మిత్రపక్షం"గా అండగా నిలుస్తూ వచ్చిన వైసీపీ.. ఇప్పుడు క్రమంగా ప్రతిపక్ష 'ఇండియా' కూటమి వైపు మొగ్గు చూపుతోందనే వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిణామాలను భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం అత్యంత నిశితంగా పరిశీలిస్తోంది. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పతాక శీర్షికలకెక్కాయి. కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన 'ముఖ్య ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు) చట్టం'కి పార్లమెంటులో మద్దతు ఇవ్వడంపై ఆయన బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. "ఆ రోజు ఆ చట్టానికి మద్దతు ఇవ్వడం నేను చేసిన పెద్ద పొరపాటు, అందుకు ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నాను" అని జగన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని, అధికారంలో ఉన్న ప్రభుత్వాల ప్రభావం దానిపై ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)లో 4.6 మిలియన్ల (46 లక్షల) నకిలీ ఓటర్లను గుర్తించినప్పటికీ, ఓటర్ల జాబితాను సవరించకుండానే ఎన్నికలకు వెళ్లాలని చూడటం ప్రజాస్వామ్యానికి విఘాతమని విమర్శించారు. ఇక నియోజకవర్గాలు, వార్డుల పునర్విభజన కూడా అధికార ఎన్డీయే కూటమికి లబ్ధి చేకూర్చేలా జరిగిందని ఆరోపించారు. మరోవైపు సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ) నిరసనలకు మద్దతుగా, సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' లో జగన్ చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్గాల్లో ఆందోళన రేపాయి. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల అరెస్టును ఖండిస్తూ వారి పట్ల జగన్ సానుభూతి తెలిపారు.

**కేంద్రంలో బీజేపీకి ఎందుకు సవాలు?**

పార్లమెంటులో వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో నలుగురు చొప్పున మొత్తం 8 మంది ఎంపీలు ఉన్నారు. గతంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ఆర్టికల్ 370 రద్దు, సాగు చట్టాల వంటి కీలక బిల్లులకు వైసీపీ మద్దతు ఇచ్చింది. అయితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 'రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026'తో పాటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లు ఆమోదానికి వైసీపీ మద్దతు బీజేపీకి అత్యంత కీలకంగా మారింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడం అవసరం. డీలిమిటేషన్ బిల్లుకు సాధారణ మెజారిటీ (లోక్‌సభలో 272) సరిపోతుంది కాబట్టి ఎన్డీయేకి ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ (360 ఓట్లు), రాజ్యసభలో 164 మంది ఎంపీల మద్దతు తప్పనిసరి. ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభల్లో ఎన్డీయే కూటమికి సొంతంగా అంతటి మెజారిటీ లేదు. ఈ సమయంలో వైసీపీ దూరం జరిగితే బిల్లుల ఆమోదం కాస్త కష్టతరం కానుంది. జనాభా నియంత్రణ బాగా పాటించిన దక్షిణ భారత రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్ల సంఖ్యలో అన్యాయం జరగకూడదని జగన్ ఇప్పటికే స్పష్టం చేశారు.

**తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణల మార్పు!**

జగన్ 'ఇండియా' కూటమి వైపు అడుగులు వేస్తే, దాని ప్రభావం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై బలంగా ఉంటుందని బీజేపీ అగ్రనేతలు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్: ఏపీలో కాంగ్రెస్, వైసీపీలు ఒకే వేదికపైకి వస్తే ఓటు బ్యాంకు గణనీయంగా మారే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉన్న ముస్లిం (9% పైగా), క్రిస్టియన్ (1.37% అధికారికంగా, వాస్తవంగా 10-15% వరకు) ఓటు బ్యాంకు వైసీపీకి అండగా ఉంది. వీరంతా 'ఇండియా' కూటమి వైపు ఏకమొత్తంగా మళ్లితే, అధికారంలో ఉన్న టీడీపీ-బీజేపీ-జనసేన ఎన్డీయే కూటమికి గట్టి పోటీ ఎదురవుతుంది.

తెలంగాణలో వైసీపీ ప్రభావం ప్రత్యక్షంగా లేకపోయినా, రెడ్డి సామాజికవర్గ ఓటర్లు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన సెటిలర్ ఓటర్లు విస్తృతంగా ఉన్నారు. జగన్ కూటమి మారితే, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్‌పల్లి, గచ్చిబౌలితో పాటు ఖమ్మం, సూర్యాపేట వంటి 20 నుంచి 30 నియోజకవర్గాల్లో ఉన్న ఆంధ్ర సెటిలర్ ఓటర్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ వైపు పూర్తిస్థాయిలో మొగ్గు చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**బీజేపీ విమర్శలు!**

జగన్ వైఖరిపై బీజేపీలోని మరో విభాగం తీవ్రంగా స్పందిస్తోంది. జగన్‌పై ఉన్న అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ, ఈడీ సంస్థలు కోర్టుల్లో రోజువారీ విచారణ జరపాలని పిటిషన్లు దాఖలు చేసిన తర్వాతి నుంచే ఆయన ఈ రకమైన రాజకీయ విమర్శలు మొదలుపెట్టారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం తన సొంత కేసుల నుంచి రక్షణ పొందేందుకు, రాజకీయ మనుగడ కోసం ఆడుతున్న నాటకమే తప్ప ఇందులో ప్రజా ప్రయోజనం లేదని పేర్కొంటున్నారు. మరి రానున్న రోజుల్లో జగన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో, అవి దేశ- ఆంధ్ర రాజకీయాలను ఎలా మారుస్తాయో చూడాలి.



## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు
# నీటి మళ్లింపు ఆరోపణలు

### కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు
### మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు నోటీసులు జారీ

**హైదరాబాద్, అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**



తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచనస్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్‌ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.



దుర్గానగర్ లోని శ్రీ జయ దుర్గా దేవి దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే ఆనంద్ గౌడ్ కుటుంబ సభ్యులు



శివరాంపల్లి లోని ఎస్ ఎన్ సీ కన్వెన్షన్ లో జరిగిన దుర్గా మాత పూజలు, దాండియా ఆటలు కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ తదితరులు







నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జరిగిన బతుకమ్మ వేడుకలలో బహుమతులు గెలుచుకున్న వారికి బహుమతులు అందచేస్తున్న యూత్ క్లబ్ సభ్యులు

# ముల్లకత్వ ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటి ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు కసరత్తు





**సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించిన సైబరాబాద్ రీజియన్ డైరెక్టర్ (ఆపరేషన్స్)**

**శుద్ధి చేసిన నీటి నాణ్యత ప్రమాణాలపై సంతృప్తి**

**హైదరాబాద్, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం)**

మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా జలమండలి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముల్లకత్వ మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) వద్ద ప్రతిపాదిత శుద్ధి చేసిన నీటి ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలను జలమండలి సైబరాబాద్ రీజియన్ డైరెక్టర్ (ఆపరేషన్స్) నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నీటి నిల్వ, సరఫరా వ్యవస్థలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.నిర్మాణ కార్యకలాపాలు, రహదారుల శుభ్రత, దుమ్ము నియంత్రణ, ఉద్యానవనాల నిర్వహణ తదితర తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన నీటిని వినియోగంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. తద్వారా మంచినీటి వినియోగాన్ని తగ్గించి, జలవనరుల సమర్థ నిర్వహణకు దోహదపడనుంది. ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని, శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను డైరెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరిశంకర్, ఓ అండ్ ఎమ్, ఎస్టీపీ విభాగం డీజీఎంలు ఉన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా శ్రీ జీన్ మాత ఏడో వార్షికోత్సవ నిశాన్ శోభాయాత్ర





**భక్తిశ్రద్ధలతో చంద్రాయణగుట్ట జీన్ మాత ఆలయానికి పాదయాత్ర..**

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి:**

**కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,అక్టోబర్19(ప్రభాత ఉదయం)**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో శ్రీ జీన్ మాత ఏడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిశాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.'జీన్ మై కేలాడ్లే,హైదరాబాద్'ఆధ్వర్యంలో జరిగిన ఈ పవిత్ర యాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి నామస్మరణతో పాదయాత్ర సాగించారు.దుర్గానగర్‌లోని కిషోర్ సింగర్ నివాసం వద్ద నుంచి దీపం,గుర్రపు బగ్గీతో ప్రారంభమైన శోభాయాత్ర భక్తుల జయజయధ్వానాలు,మంగళ వాయిద్యాలు,భక్తి గీతాల నడుమ చంద్రాయణగుట్టలోని జీన్ మాత ఆలయం వరకు కొనసాగింది.ప్రసిద్ధ భజన్ గాయకులు కిషోర్ తోష్నివాల్,అంశుల్ కొఠారి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి.యాత్ర సాగిన మార్గమంతా భక్తులు అమ్మవారిని స్మరిస్తూ భక్తిభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సత్సంప్రదాయాలను,భక్తిభావాన్ని పెంపొంది స్తాయని అన్నారు.భిన్న వర్గాల ప్రజలు ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనడం సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జీన్ మాత దివ్య కృపతో డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్,రాము యాదవ్,నరేష్ అగర్వాల్,చికెన్ రాజు, రామస్వామి,జగదీష్ అగర్వాల్,మల్లేష్ నేత,శ్యామ్ సుందర్‌తో పాటు స్థానిక భక్తులు, యువకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

# రాజేంద్రనగర్‌లో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు..

**అమ్మవారి మండపాల్లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో శివపార్వతుల కల్యాణ సేవలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 19 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత పూజా మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.మండపాల వద్దకు చేరుకున్న కార్తీక్ రెడ్డికి నిర్వాహకులు,అర్చకులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినం దించారు. అనంతరం మైలార్ దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో ఘనంగా నిర్వహించిన శివపార్వతుల కల్యాణ సేవలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవంలో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతుల దివ్య మంగళ స్వరూపాలను దర్శించుకుని ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,పార్టీ ముఖ్య నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు అక్కెం కృష్ణ,రాము గౌడ్,గుమ్మడి కుమార్,రాము యాదవ్,మైసి రెడ్డి,అక్కెం రఘు,రాజేష్ యాదవ్,రావుల భాస్కర్,శ్యామ్,రమేష్,చింటూ, భాస్కర్,మల్లి, సునీల్,మల్లేష్,సింహాద్రి,సంతు,బలరాజ్,అశోక్ కుమార్, నరేష్, రిషి కార్యకర్తలు,స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గద్వాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బ వేడుకలు గద్వాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపా పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు పాల్గొని సంబరాల్లో భాగస్వాములయ్యారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్ర నిలుస్తుందని ఈ సందర్భంగా పండుగ వాతావరణం ప్రతిబింబించింది. సాంప్ర పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.




# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే అబద్ధపు హామీలను నమ్మి రైతులు మోసపోయారు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం):**

ఎన్నికల సమయంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు తీరని అన్యాయం చేస్తోందని బిజెపి జిల్లా నాయకురాలు డి.కె. స్నిగ్ధా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన విద్యుత్ హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ధరలు కిష్టన్న ఆధ్వర్యంలో సోమవారం గద్వాల పట్టణంలోని విద్యుత్ రాజు కార్యాలయం వద్ద నిర్వహించిన రైతుల నిరసన దీక్షా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పి కనీసం 5-6 గంటలు కూడా ఇవ్వడం లేదని, పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతల వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయన్నారు.మలో-వోల్టేజ్ వల్ల రోజువారీగా వందలాది బోర్ మోటార్లు కాలిపోతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం బొగ్గు సరఫరా నిరంతరాయంగా అందిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణా లోపం, నిధుల విడుదల లేకపోవడం వల్లే ఈ కొరత ఏర్పడిందన్నారు. 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'ను అమలు చేయకపోవడం వల్ల పంటలు నష్టపోయినా రైతులకు పరిహారం అందడం లేదు అని అన్నారు.రైతులకు లో-వోల్టేజ్ సమస్య లేకుండా పగటిపూట కనీసం 12 గంటల నాణ్యమైన త్రీ-ఫేజ్ విద్యుత్ ఇవ్వడంతో పాటు, ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల విద్యుత్ తక్షణమే పునరుద్ధరించాలి అని డిమాండ్ చేస్తూ.. విద్యుత్ శాఖ డి.ఇ రవి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, బలిగేరా శివారెడ్డి, రజక జయశ్రీ, బాబుల్ రెడ్డి, దాస్, వెంకటేశ్వర రెడ్డి, మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు , రైతులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(ప్రభాత ఉదయం):**

గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్నవిజయదశమి వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా రావణ కటౌట్ దహనం,క్రాకర్ షో,సినీ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగ కుండా రూట్ క్లియరెన్స్, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని,వీఐపీల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డికి ఆదేశించారు.కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.



# రాఘవాపూర్‌లో అభివృద్ధికి శ్రీకారం.. సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన!

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(ప్రభాత ఉదయం):**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ (గొల్లపల్లి) గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతు న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



దుర్గా మాత పూజలలో పాల్గొన్న మహిళలు

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**

దేవీ నవరాత్రి, దసరా ఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల చివరి రోజు పురస్కరించుకొని సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలలో బీజేపీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు, దాండియా వేడుకల్లో పాల్గొని, అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాత జాగారన, హారతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను, స్థానిక ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించిన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలను అభినందించారు. ఈ వేడుకల నిర్వహణకు సహకరించిన స్థానిక యువ నాయకులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఆ అమ్మవారి చాలని ఆశిశులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## శివరాంపల్లిలో అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**

శ్రీ దేవీ దసరా శరన్నవ రాత్రులు సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ లో ఎర్రబోడ, ఉప్పర్ పల్లి , హైదర్ గూడ, శివరాంపల్లి లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలని, ఆలయాలను సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి . కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి , తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య, పి జీవన్ దాస్, పి శివ ముదిరాజ్ , ఎడ్లకాడి సూర్యం, సరికొండ దుర్గేష్, వల్లూరి విజయ్, గౌతమ్,సాయితేజ్, అఖిరా, ఆకాష్, నీరజ్,తదితరులు పాల్గొన్నారు

**పార్కు చేసిన వాహనంలో నుంచి నగదు దోపిడీ చేసిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గర డాక్యుమెంట్ రైటర్ గా పనిచేస్తున్న మనోహర్ తన ద్విచక్ర వాహనంలో రూ. 3.5 లక్షలు పెట్టి ఉదయం కార్యాలయం దగ్గర పార్కింగ్ చేశాడు. మధ్యాహ్నం తర్వాత వాహనం దగ్గరకు వెళ్లి పరిశీలించగా తాళం పగలగొట్టి ఉంది. వాహనంలో పరిశీలించగా నగదు మాయమైంది. అక్కడ ఉన్న సీసీ కెమెరా వైర్లను కూడా దుండగుడు తెంచేసి నట్లు గుర్తించారు. ఘటన జరిగిన తీరును బట్టి తెలిసిన వ్యక్తి దోపిడీకి పాల్పడ్డట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ వెంకటేష్ తెలిపారు.**

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**



బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు

## రాజేంద్రనగర్‌లో మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమా సుదర్శన్ జిల్లోజు

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ డివిజన్‌లో మహిళలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి ఆడి, పాడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన మన సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని హేమా సుదర్శన్ జిల్లోజు పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో మమేకమై వారి ఆనందంలో భాగస్వాములైన ఆమె, మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసం, సామాజిక భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, వారి హక్కులు, గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ పూల పండుగ మాత్రమే కాదు... తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, మన సంస్కృతీ వైభవానికి ప్రతీక! అని ఆమె అభివర్ణించారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తరఫున మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హేమా సుదర్శన్ జిల్లోజు తెలిపారు.



## బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మార్కండేయనగర్ మహిళలు

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో దుర్గామాతని దర్శించుకుని శ్రీ భూ లక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహికంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ లు పాల్గొన్నారు.



పత్తి కుంట వద్ద బతుకమ్మ లతో మహిళలు

## పత్తి కుంటలో బతుకమ్మలు

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం) :**

సద్దుల బతుకమ్మ సందర్భంగా రాజేంద్రనగర్ పత్తి కుంట లో చుట్టు పక్కలా బస్తీల నుండి పెద్ద సంఖ్య లో మహిళలు బతుకమ్మల ను హనుమాన్ నగర్ పత్తి కుంట లో విడిచారు. తమ బస్తి లో అడుకున్న తర్వాత వందల సంఖ్యలో లో కొలనులో బతుకమ్మలను వదలడానికి తీసుకు వచ్చారు. సాయంత్రం 6గంటల నుండి మొదలు కొని రాత్రి 2 గంటల వరకు బతుకమ్మలను నీళ్లలో విడిచారు. పత్తి కుంట దగ్గర కావలిసిన ఏర్పాట్లు బీజేపీ గోషామెహల్ గోల్కొండ ఇంచార్జి వై.శ్రీధర్ దగ్గరుండి చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంజ బాబు రావు , బందరు బాల కృష్ణ, అరుణ్ , ఇ. వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజయదశమి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ రాజ్ పాల్ రెడ్డి

**బుద్వేల్, అక్టోబరు 19 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ సీనియర్ నాయకులు సామ రాజ్ పాల్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయ దశమి పర్వదినం ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కులవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.





## 12 ఏళ్ల తర్వాత ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐక్యకూటమి విజయభేరి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(ప్రభాత ఉదయం):**

కరీంనగర్ ఆర్టీసీ వర్క్‌షాప్ జోనల్ పరిధిలో సుమారు 12 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐక్యకూటమి ఘనవిజయం సాధించింది. భారీ మెజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలో ఆర్టీసీ వర్క్‌షాప్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్క అందజేసి సన్మానించారు.అనంతరం ఆర్టీసీ వర్క్‌షాప్‌లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యూనియన్ నాయకులు వివరించిన సమస్యలపై పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాలని యూనియన్‌నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సురేష్ గౌడ్, ఆంజనేయులు, కాజా, ప్రవీణ్ కుమార్, సాయికుమార్, లవ్ కుమార్, వెంకట్ రెడ్డి, సందీప్, వెంకటస్వామితో పాటు పలువురు వర్క్‌షాప్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





ఎన్టీఆర్ నగర్లో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో వనితారెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు లక్ష్మి

# తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పెద్ద పండుగ

## బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వనితారెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో గొప్పదని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలవనితారెడ్డి అన్నారు. సోమవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ లో డివిజన్ ప్రెసిడెంట్ యు లక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వనితారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగను మహిళలు సంబరంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ మహిళలు డివిజన్ మాజీ ప్రెసిడెంట్ విక్రం చారి, శీను పాల్గొన్నారు.

# గద్వాల మార్కెట్‌కు దసరా శోభ...

## పూజా సామగ్రి కొనుగోలు చేసిన ప్రజలు... కిటకిటలాడిన మార్కెట్లు





**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మార్కెట్లు దసరా శోభను సంతరించుకున్నాయి. పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో సోమవారం కిటకిటలాడాయి. మంగళవారం విజయదశమి కావడంతో ముందురోజే మార్కెట్‌ను పూర్తి చేశారు. దీంతో గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్, పాత కూరగాయల మార్కెట్, గాంధీచౌక్, రాజవీధి, రాజీవ్ మార్గ్, కొత్త బస్టాండ్, తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు కళకళలాడాయి. విజయదశమి వేడుకల కోసం ప్రజలు కుటుంబ సమేతంగా వస్త్ర



దుకాణాలు, కిరాణా షాపులు, పూలు, పండ్ల మార్కెట్లకు ప్రజలు పోటెత్తడంతో అన్ని ప్రాంతాలూ జనసంద్రంగా మారాయి. స్వీట్లు, అటుకులు, బెల్లం, పసుపు, కుంకుమ, సింధూరం, నిమ్మకాయలు, పూలు అధిక సంఖ్యలో అమ్ముడయ్యాయి. కొబ్బరికాయ ధర అమాంతం పెరిగింది. కొబ్బరికాయ రూ.50 పలికింది. పూల ధరలకు రెక్కలొచ్చాయి. దసరా వ్యాపారం బాగా జరగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజల అవస్థలు..**

పండుగ రద్దీకి తగినట్లుగా వాహనాల రాకపోకలు విపరీతంగా పెరగడంతో ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ముందుకు కదలక ప్రయాణికులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడ్డారు.




## శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ దేవాలయంలో వైభవంగా ముగిసిన దసరా నవరాత్రులు

**9వ రోజు శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం):**

దసరా నవరాత్రి వేడుకలు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రెండో వార్డులో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల చివరి రోగైన సోమవారం (9వ రోజు), గద్వాలలోని రెండోవార్డులో గల శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ దేవాలయంలో అమ్మవారు సర్వశక్తి స్వరూపిణి అయిన శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.దుష్ట శిక్షణ, శిక్షణ రక్షణార్థం దుర్గమ్మ భయానక రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించిన రౌద్ర, తేజోరూపమైన మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని అర్చకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హారతులు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దివ్య రూపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణమంతా “జై మాతా ది” మరియు “అమ్మవారి నామస్మరణ”తో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## గద్వాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బ వేడుకలు గద్వాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపా పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు పాల్గొని సంబరాల్లో భాగస్వాములయ్యారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్ర నిలుస్తుందని ఈ సందర్భంగా పండుగ వాతావరణం ప్రతిబింబించింది. సాంప్ర పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.



## అత్తాపూర్ శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 19(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ లోని నవయుగ ఆనంద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయంలో శ్రీ దుర్గామాతను స్థాపించి 19 సంవత్సరాలు. దుర్గా మాత శరణ్య నవరాత్రులలో మహా హారతి, ఒడిబియ్యం , అన్నదాన ప్రసాదాల కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. ఆలయంలో బతుకమ్మ ఆటలతో దాండియా నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం అధ్యక్షురాలు ముక్కోర మహేశ్వరి , చంద్రకళ.రేణుక, శామల, లలిత, శేషికళ, ఉమ, శేషి రేఖ సంతోషి.యూత్ ప్రెసిడెంట్ జె. వినోద్, ప్రేమ్, జి. నరేందర్, జె. పాపాయిక్ ,ఐ. నర్సింహ,వై. షేకర్, జె. సంపత్, రాట్.,జె. రాజు తదితరులుపాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అమ్మవారి మండపాలను సందర్శించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**అమ్మవారికి ప్రత్యేక పూజలు..భక్తులతో కలిసి నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి**

**ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు**

**రాజేంద్రనగర్,అక్టోబర్19(ప్రభాత ఉదయం)**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో భక్తులు ఏర్పాటు చేసిన మండపాలను సందర్శిస్తూ అక్కడి నిర్వాహకులతో మాట్లాడారు.ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.దేవీ నవరాత్రులు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని చాటుతాయని పేర్కొన్నారు.పండుగలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు.ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో,సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,నియోజకవర్గం సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,గుమ్మడి కుమార్,రాముయాదవ్,మైసి రెడ్డి,అక్కెం రఘు,రాజేష్ యాదవ్,. కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టర్ రాకతోనే కదలిక.. బోసిపోయిన ఆడిటోరియం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(ప్రభాత ఉదయం):**

ప్రజల సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల గైర్హాజరు, అర్జీదారుల పలుచని హాజరుతో పేలవంగా సాగింది. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన కార్యక్రమంలోనే అధికారుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి కనిపించింది. ఐడీఓసీలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఇందుకు వేదికైంది. తెలంగాణ పూల పండుగ సద్దుల బతుకమ్మ మరుసటి రోజు, మంగళవారం దసరా పండుగ నేపథ్యంలో ప్రజావాణికి అర్జీదారుల హాజరు అంతంతమాత్రంగానే ఉంది. పండుగ వాతావరణం కారణంగా ప్రజలు పెద్దగా రాకపోవడం ఒక కారణమైతే, వచ్చిన కొద్దిమందికి కూడా కార్యక్రమం ఆశించిన స్థాయిలో సాగకపోవడం గమనార్హం. నిర్దేశించిన సమయానికి ప్రజావాణి ప్రారంభమైనప్పటికీ మధ్యాహ్నం 12 గంటల వరకు ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంతో వేదికపై తహసీల్దార్ స్థాయి అధికారులే కనిపించారు.ప్రజల సమస్యలను వినేందుకు, అర్జీలను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉన్నతాధికారుల గైర్హాజరు చర్చనీయాంశమైంది. వచ్చిన కొద్దిమంది అర్జీదారులు సైతం తమ సమస్యలను వివరించేందుకు, దరఖాస్తులు అందించేందుకు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆడిటోరియం సందడి లేక బోసిపోయింది.అదనపు కలెక్టర్ ఆలస్యంగా వచ్చినా పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించలేదు. అర్జీల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులు, సిబ్బందిలో కొందరు సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తూ కనిపించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాల్సిన చోట ఇలాంటి దృశ్యాలు కనిపించడం కార్యక్రమ నిర్వహణ తీరుపై ప్రశ్నలు రేకెత్తించింది.మధ్యాహ్నం 12.30 గంటల అనంతరం కలెక్టర్ రావడంతో ఒక్కసారిగా అధికారుల్లో కదలిక మొదలైంది. అర్జీదారులు కూడా తమ దరఖాస్తులతో క్యూలో నిలబడటం కనిపించింది. అప్పటివరకు కనిపించని హడావుడి కలెక్టర్ రాకతో మొదలవటం పట్ల అర్జీదారులు మండిపడ్డారు. ప్రజావాణి అనేది కేవలం సోమవారం నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాదు.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపాల్సిన బాధ్యతాయుత వేదిక. అలాంటి కార్యక్రమంలో అధికారులు సమయపాలన పాటించకపోతే, ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వకపోతే ప్రజలకు న్యాయం జరిగేదెలా? ఉన్నతాధికారుల పర్యవేక్షణ, సిబ్బంది బాధ్యతాయుత పనితీరు ఉంటేనే ప్రజావాణికి సార్థకత చేకూరుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా దసరా వేడుకలు





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19 (ప్రభాత ఉదయం):**

విజయదశమిని పురస్కరించుకొని సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో దసరా పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆయుధ, జమ్మి, వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమిషనర్ గౌష్ ఆలం హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ రిజర్వు ఇన్స్పెక్టర్లు జానీమియా, శ్రీధర్ రెడ్డి, కిరణ్ కుమార్ లతో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608